సాక్షి రాజన్న సిరిసిల్ల

శనివారం । 6 । ఏప్రిల్ । 2024

I

బోనమెత్తిన దేశాయిపల్లె



తంగళ్లపల్లి(సిరిసిల్ల): మండలంలోని దేశాయిపల్లెలో శుక్రవారం పోచమ్మ బోనాలు తీశారు. గ్రామస్తులంతా పోచమ్మతల్లికి బోనం మొక్కులు చెల్లించుకున్నారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ శని(సా॥)	సహర్ ఆది(ఉ॥)
కరీంనగర్	6.29	4.36
పెద్దపల్లి	6.36	4.43
రాజన్న సిరిసిల్ల	6.36	4.44
జగిత్యాల	6.36	4.44

న్యూస్‌రీల్

‘ఫ్రై’డే

- భానుడి భగభగ
- ఉమ్మడి జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని సూచన

సాక్షిప్రతినిధి, కరీంనగర్:భానుడు భగభగా మండుతున్నాడు. నిప్పులు కక్కుతూ.. ప్రతాపం చూపిస్తున్నాడు. జనం ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. వడగాలులు వీస్తున్నాయి. ఎండలు మండుతుండడంతో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్‌ను ప్రకటించింది. శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రత 41, గరిష్ట ఉష్ణోగ్రత 44 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఎండ తీవ్రత ఈనెల 9వ తేదీ వరకు కొనసాగుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆరెంజ్ అలెర్ట్ జారీచేసింది. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదని సూచించింది.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి



తంగళ్లపల్లి(సిరిసిల్ల): వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తంగళ్లపల్లి మండల స్పెషల్ అధికారి, డీపీవో వీరబుచ్చయ్య సూచించారు. మండలంలోని పద్మనగర్, మండెపల్లి, రాళ్లపేట, కస్బెకట్కూర్, గండిలచ్చపేట గ్రామాల్లో శుక్రవారం పర్యటించి నీటి సరఫరాను పరిశీలించారు. ఎంపీడీవో(ఎఫ్ఏసీ) జోగం రాజు, పంచాయతీ కార్యదర్శులు నీరజ, రఘువీరారెడ్డి, జరీనా, రాజు, వెన్నెల పాల్గొన్నారు.

ఎల్‌ఎండీకి కొనసాగుతున్న నీటి విడుదల

బోయినపల్లి(చొప్పదండి): మిడ్‌మానేరు నుంచి ఎల్‌ఎండీకి నీటివిడుదల కొనసాగుతోంది. ప్రాజెక్టు రివర్ స్లూయిస్ ద్వారా శుక్రవారం ఎల్‌ఎండీకి 300 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 7.59 టీఎంసీల మేర నీరు నిల్వ ఉంది.

నేతకార్మికులను ఆదుకోవాలి

సిరిసిల్లటౌన్: వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని నివారించి, నేత కార్మికులను ఆదుకోవాలిన సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు కోరారు. స్థానిక కార్మిక భవనంలో శుక్రవారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. సిరిసిల్లలో సంక్షోభానికి కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేనన్నారు. సిరిసిల్ల ప్రభుత్వ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న నేతన్నల గర్జనసభకు భారీగా తరలిరావాలని కోరారు. పంతం రవి, అజ్జ వేణు, సోమ నాగరాజు పాల్గొన్నారు.

అటవీ హద్దుల పరిశీలన



వీర్నపల్లి(సిరిసిల్ల): మండల కేంద్రం శివారులోని అటవీహద్దులను ఆ శాఖ అధికారులు శుక్రవారం పరిశీలించారు. అటవీశాఖ అధికారులు బాలమణి, శ్రీనివాసరావు సెంట్రల్ నర్సరీ, బౌండరీ పిల్లర్స్ సందర్శించారు. మొక్కల పెంపకంలో సూచనలు చేశారు. వీర్నపల్లి సెక్షన్ ఆఫీసర్ ఎస్.రంజిత్‌కుమార్, అల్మాస్‌పూర్ సెక్షన్ ఆఫీసర్ పద్మలత పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

సిరిసిల్లటౌన్: రాష్ట్రంలో నేషనల్ హెల్త్‌మిషన్‌లో పనిచేస్తున్న రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ కోరారు. సిరిసిల్లలోని కార్మిక భవనంలో రెండో ఏఎన్‌ఎంలతో జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కదారి రాములు, అజ్జ వేణు, రాజేశ్వరీ, వజ్రమ్మ, వసంత, జ్యోతి పాల్గొన్నారు.

క్రీడాప్రాంగణం స్థలం స్వాధీనం

వీర్నపల్లి(సిరిసిల్ల): మండలంలోని లొద్దితండాలో గతంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం స్థలాన్ని శుక్రవారం అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లొద్దితండాలో అటవీశాఖ భూమిలో గత ప్రభుత్వంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. పంటలు కోతకు వస్తుండడంతో క్రీడాప్రాంగణంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ఎంపీపీ భర్త అనడంతో తండావాసులు, నాయకుల మధ్యన వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ విషయం అటవీశాఖ అధికారులకు తెలియడంతో అక్కడికి చేరుకొని వారితో మాట్లాడారు. అటవీశాఖ భూమిలో క్రీడాప్రాంగణం, కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు వీలులేదని స్పష్టం చేశారు. ఆ స్థలంలో ప్లాంటేషన్ చేస్తామని తెలిపి స్వాధీనం చేసుకున్నారు.



భోజనం చేస్తున్న కేసీఆర్



వెదిరలో రైతులతో మాట్లాడుతున్న కేసీఆర్



మిడ్‌మానేరును పరిశీలిస్తూ..



జగ్జీవన్‌రామ్‌కు నివాళి అర్పిస్తూ..



కరీంనగర్‌రూరల్ మండలం మొగ్దుంపూర్‌లో రైతులతో మాట్లాడుతున్న కేసీఆర్



పరిశీలిస్తూ.. భరోసా ఇస్తూ..

- కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలో గులాబీ బాస్ పర్యటన
- ఎండిన పంటలు.. ప్రాజెక్టులు.. కాలువలు పరిశీలించిన కేసీఆర్
- కరీంనగర్ జిల్లా మొగ్దుంపూర్‌లో మొదలై.. సిరిసిల్ల జిల్లాకేంద్రంలో ముగిసిన ‘పొలంబాట’
- గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం

కరీంనగర్/కరీంనగర్‌రూరల్/రామగుడు/గంగాధర/బోయినపల్లి/సిరిసిల్ల: అన్నదాతకు అండగా.. సర్కారుపై సమరం చేసేందుకు ‘పొలంబాట’ పట్టి, ఎండిన పంటలు పరిశీలించేందుకు శుక్రవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన గులాబీ దళపతి, మాజీ సీఎం కేసీఆర్‌కు బీఆర్‌ఎస్ శ్రేణులు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. జిల్లా సరిహద్దు శనిగరం, బెజ్జంకి క్రాస్‌రోడ్, అల్గునూర్ మానేరు బ్రిడ్జి వద్ద భారీ బైక్‌ర్యాలీతో కాన్వాయ్ వెంట సాగారు. నష్టపోయిన పంటలు పరిశీలిస్తూ.. అన్నదాతలకు భరోసా ఇస్తూ కేసీఆర్ ముందుకు సాగారు. పలువురు రైతులతో మాట్లాడుతూ.. వారికి పరిహారం అందేలా పోరాడుతామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ వైఫల్యంతోనే పొలాలు ఎండిపోయాయని కేసీఆర్ రైతులతో అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం చేద్దామా అంటూ ప్రశ్నించారు. చేద్దామంటూ రైతులు మాటకలిపారు. నీరులేక ఎండిపోయిన మిడ్‌మానేరు, వరదకాలువను పరిశీలించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడిన గులాబీ బాస్ నేతన్నల పక్షాన పోరాడుతామని పేర్కొన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు మొగ్దుంపూర్‌లో ప్రారంభమైన కేసీఆర్ పొలంబాట రాత్రి ఎడున్నరకు సిరిసిల్లలో ముగిసింది. ప్రైవేటు రక్షణ బృందం కేసీఆర్ పర్యటనలో పాల్గొంది. పోలీసులతో పాటు.. వాలంటీలర్లు సైతం రక్షణ విధులు నిర్వహించారు.



బోయినపల్లి మండలంలో పంటల పరిశీలనకు బస్సులో వస్తున్న మాజీ సీఎం కేసీఆర్

ముగ్దుంపూర్‌లో ప్రారంభమై..

కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్‌కు కేసీఆర్ ఒంటిగంటకు చేరుకున్నారు. పలువురు రైతుల ఎండిన పంటలు పరిశీలించారు. సాగునీరందక పంటలు ఎండిపోయాయని రైతులు కేసీఆర్‌కు మొరపెట్టుకున్నారు. ఎండిన పంటలకు ప్రభుత్వం ఎకరానికి రూ.25వేల చొప్పున పరిహారం ఇవ్వాలని లేకపోతే తానే మేడిగడ్డ వద్ద రైతులతో ధర్నాకు దిగుతానని కేసీఆర్ అన్నారు. అంతకుముందు కేసీఆర్ పొలం వద్దకు కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. ఒకరినొకరు నెట్టుకోవడంతో దాదాపు 5 నిమిషాలు కారులోనే ఉండిపోయారు.

ఎమ్మెల్యే గంగుల ఇంట్లో లంచ్

మొగ్దుంపూర్‌లో పొలంబాట కార్యక్రమాన్ని ముగించుకొని సిరిసిల్ల జిల్లాకు వెళ్తూ కరీంనగర్‌లోని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో భోజనం చేశారు. జగిత్యాల దారిలో గంగాధర మీదుగా కాన్వాయ్ బోయినపల్లి వెళ్తుండగా.. రామడుగు మండలం వెదిర బస్టాండ్ వద్ద రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వేంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. కాన్వాయ్‌పై పూల వర్షం కురిపించారు. స్థానిక రైతులు నీరులేక ఎండిపోయిన వరికట్టలను చూపుతూ వారి బాధలను తెలుపుకున్నారు. గంగాధర మండలం కురిక్యాల శివారులోని వరదకాలువ వంతెనపై కాన్వాయ్‌ని ఆపి వరదకాలును పరిశీలించారు.

మిడ్‌మానేరు పరిశీలన.. రైతులకు ధైర్యం

కేసీఆర్ కాన్వాయ్ మధ్యాహ్నం 3:30 గంటలకు బోయినపల్లి చేరుకుంది. కేసీఆర్ కౌలురైతు గంగురమేశ్‌కు చెందిన ఎండిన పొలాన్ని పరిశీలించారు. రమేశ్, అతని భార్యతో మాట్లాడారు. 10ఎకరాలు కౌలుకు తీసుకుని, రూ.3 లక్షలు పెట్టుబడి పెట్టామని నీరులేక మొత్తం ఎండిపోయిందని రమేశ్ కేసీఆర్‌కు గోడు వెల్లబోసుకున్నాడు. అనంతరం కేసీఆర్ కొదురుపాక ఫోర్‌లేన్ బ్రిడ్జి మీదుగా అడుగంటిన మిడ్‌మానేరు ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం సిరిసిల్లకు బయల్దేరారు.

గంటకు పైగా స్పీచ్...

సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. 5 గంటలకు సిరిసిల్లకు చేరిన కేసీఆర్ స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో సమావేశమయ్యారు. 6 గంటలకు ప్రెస్‌మీట్ వేదికకు వచ్చిన కేసీఆర్ ముందుగా బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం గంటకు పైగా ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. ఆవేశంగా.. ఆవేదనగా.. మాట్లాడుతూ.. రైతులు, నేతన్నల సమస్యలను ప్రస్తావించారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉండగా... చేసిన పనులు.. ఇప్పుడు జరుగుతున్న తీరును నిశితంగా వివరించారు. ప్రెస్‌మీట్ ఆసాంతం కాంగ్రెస్, ఆ పార్టీ మేనిఫెస్టోను ఉటంకిస్తూ సాగింది. బీజేపీ అంశాన్ని ప్రస్తావించకపోవడం గమనార్హం. కేసీఆర్ నో పొలిటికల్ ఇష్యూస్ అంటూ ప్రెస్‌మీట్ ముగించారు. కేసీఆర్ వెంట బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బి.వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, కౌశిక్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, భానుప్రసాదరావు, జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తులఉమ, మాజీ ఎమ్మెల్యేలు చెన్నమనేని రమేశ్ బాబు, సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్, బాల్క సుమన్, వొడితెల సతీశ్‌బాబు, ‘సెస్’ చైర్మన్ చిక్కాల రామారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, నాయకులు చెలిమెడ లక్ష్మీనర్సింహరావు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్లు జిందం కళాచక్రపాణి, రామతీర్థపు మాధవి పాల్గొన్నారు.

నేతన్న పక్షాన పోరాడుతాం..

సిరిసిల్ల నేతన్నలకు ప్రభుత్వ వస్త్రోత్పత్తి ఆర్డర్లు ఇచ్చి ఆదుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేసీఆర్ అన్నారు. ప్రభుత్వం నుంచి సిరిసిల్ల వస్త్రపరిశ్రమకు రావాల్సిన రూ.300 కోట్ల కోసం శనివారం జరిగే నేతన్నల గర్జనలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. సభ తరువాత ప్రభుత్వం స్పందించకుంటే... కోర్టులో కేసు వేస్తామని, అడ్వకేట్ ఫీజులు పార్టీ భరిస్తుందని హామీ ఇచ్చారు. సిరిసిల్ల నేతన్నలను ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన మాటలను తప్పుపట్టారు. ప్రభుత్వ ఆర్డర్లను ఉత్పత్తి చేస్తే ఇన్ని రోజులు దొబ్బితిన్నది చాలదా అంటూ.. మాట్లాడడం ఏమిటన్నారు. నేతన్నలు కష్టపడ్డారే కానీ.. దొబ్బితినలేదని పేర్కొన్నారు.

అధికారంలో ఉన్నప్పుడు రైతులు గుర్తుకు రాలేదా?

- అన్నదాతలకు బేడీలు వేసిన చరిత్ర మీది
- చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

బోయినపల్లి(చొప్పదండి): అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్‌కు రైతులు గుర్తుకురాలేదని, ఇప్పుడు కపట ప్రేమ చూపుతున్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం విమర్శించారు. బోయినపల్లిలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో రైతులకు బేడీలు వేసిన చరిత్ర మీది కాదా.. అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలను అడ్డుకుంటే, ఇప్పుడు తమ ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు. గతంలో వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు రూ.10వేల పరిహారం ఇస్తానని బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, మిడ్‌మానేరు నిర్వాసితుల ఇళ్ల నిర్మాణాలకు రూ.5.04లక్షల ఇస్తానని అమలు చేయనందుకు క్షమాపణలు చెప్పాలని కోరారు. చొప్పదండి నియోజకవర్గంలో పంటలు ఎండిపోలేదని, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల అండతో సమయానికి వరద కాల్వకు నీరు విడుదల చేయించినమన్నారు. కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు కూన రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి మహేశ్‌రెడ్డి, జంగం అంజయ్య, ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, నాయకులు వన్నెల రమణారెడ్డి, ఇప్ప శ్రీనివాస్, బొమ్మనవేని తిరుపతి, పురుమళ్ల మనో హర్, చిలువేరి నారాయణ, బోయిని ఎల్లేశ్, కనకయ్య, బండి శ్రీను, గడ్డం తిరుపతిరెడ్డి, నిమ్మ వినోద్ పాల్గొన్నారు.



బోయినపల్లిలో మాట్లాడుతున్న మేడిపల్లి సత్యం

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

- నివాళి అలర్పించిన అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

సిరిసిల్ల: జిల్లా కేంద్రంలో శుక్రవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగాయి. అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సిరిసిల్ల ఆర్డీవో రమేశ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్‌కుమార్, జౌళి శాఖ ఏడీ సాగర్, డీవైఎస్‌వో అజ్మీరా రాందాస్, ఎల్‌డీఎం మల్లికార్జునరావు, డీటీసీపీవో అన్సారీ పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

నేతన్నల పోరుబాట

- నేడు సిరిసిల్లలో మహాగర్జన
- బతుకుదెరువు కోసం ఉద్యమబాట
- బీజేపీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ల తీరుపై ఆగ్రహం
- ఆదుకోవాలంటున్న ఆసాములు.. పొట్టకెళ్లలేదంటున్న కార్మికులు

సిరిసిల్లటౌన్: కార్మికక్షేత్రం సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో చిక్కుకుపోయింది. ఆ రంగంలో పనిచేస్తున్న కార్మికులు, ఆసాములు రోడ్డుమీద పడ్డారు. ప్రభుత్వాలు ఆదుకోకపోవడంతో కార్మికక్షేత్రంలో ఆకలికేకలు వినిపిస్తున్నాయి. గత నాలుగు నెలలుగా వివిధ రూపాల్లో నిరసనలు తెలిపిన నేతన్నలు శనివారం ప్రత్యక్ష ఉద్యమబాట పడుతున్నారు. తమ సమస్యలపై గళం విప్పేందుకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మహాగర్జన పేరిట భారీ సభను ఏర్పాటు చేస్తున్నారు. వస్త్రపరిశ్రమ, అనుబంధ రంగాలకు చెందిన యజమానులు, ఆసాములు, కార్మికులు వేలాదిగా పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. వస్త్రపరిశ్రమ వర్గాలన్నీ జేఏసీగా ఏర్పడి బీజేపీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల తీరుపై పోరాటం చేసేందుకు సిద్ధమయ్యారు.

పార్టీలకు అతీతంగా సభ

సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలన్న ఆకాంక్షతో నేతన్నల మహాగర్జన సభ నిర్వహిస్తున్నారు. అధికారంలో ఉన్న పార్టీలు, గతంలో పాలించిన పార్టీల వైఫల్యంతోనే ప్రస్తుతం పరిశ్రమ సంక్షోభానికి చేరుకుందని నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఇది కేవలం సిరిసిల్ల వస్త్రపరిశ్రమ మనుగడ కోసమే సాగిస్తున్న పోరాటంగా పేర్కొంటున్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా నేతన్నలు నిరసన గళాన్ని చాటుతున్నారు. శనివారం సాయంత్రం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో వస్త్రపరిశ్రమకు చెందిన యజమానులు, ఆసాములు, కార్మికులు, అనుబంధ రంగాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వేలాది సంఖ్యలో హాజరయ్యేలా కార్యక్రమాన్ని రూపొందించారు.



రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన వస్త్రపరిశ్రమ ప్రతినిధులు

కేసీఆర్ నోట మద్దతు మాట

నేతన్నల గర్జనసభకు తమ పార్టీ నాయకులు కూడా హాజరవుతారని మాజీ సీఎం కేసీఆర్ శుక్రవారం సిరిసిల్లలో ప్రకటించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో తమ ప్రభుత్వం సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి అందించిన విషయాన్ని కేసీఆర్ గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నేతన్నల దుస్థితి, ఆత్మహత్యలను ప్రస్తావించారు.

రాజకీయ విభేదాలకు తావులేకుండా..

నేతన్నల మహాగర్జన సభకు రాజకీయ విభేదాలకు తావు లేకుండా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ, అనుబంధ రంగాల జేఏసీ ప్రతినిధులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం, ప్రస్తుతం ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే వేలాది కార్మికుల కుటుంబాలు ఆకలికేకలతో అలమటిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిరిసిల్ల వస్త్రపరిశ్రమ సమస్యలు, సవాళ్లు, పరిశ్రమ మనుగడ కోసం చేపట్టాల్సిన కార్యాచరణను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా కార్యక్రమం జరుగనుంది. వస్త్ర పరిశ్రమ, అనుబంధ సంఘాల ఐక్యవేదికలో 27 మంది ప్రతినిధులు సిరిసిల్లలో నేతన్నల మహాగర్జన సభను విజయవంతం చేసేందుకు బాధ్యత తీసుకున్నారు.

ప్రధాన డిమాండ్లు ఇవీ..

- నేతకార్మికులకు ప్రభుత్వం మెరుగైన ఉపాధి అందించాలి.
- కార్మికుల సంక్షేమానికి త్రిఫ్ట్ పథకాన్ని అమలు చేయాలి.
- నేతన్నబీమాతో కార్మిక కుటుంబాలకు ధీమా అందివ్వాలి.
- పెండింగ్ బతుకమ్మ యారన్ సబ్సిడీ డబ్బులు వెంటనే అందివ్వాలి.
- గత ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్లకు సంబంధించిన రూ.272 కోట్లు వెంటనే విడుదల చేయాలి.
- గతంలో మాదిరిగానే కరెంటు సబ్సిడీ కొనసాగించాలి.

లెక్కాపత్రం లేకుంటే జప్తే..

- స్వాధీన సొమ్ము విడుదలపై కమిటీ పర్యవేక్షణ
- జప్తుపై ప్రామాణిక కార్యాచరణ విధానం అమలు
- రూ.50వేలు దాటితే తిప్పలే

కమిటీ ఇలా..

నోడల్ అధికారి: శ్రీధర్, డీఆర్డీవో
కన్వీనర్: నాగరాజు, డీటీవో
సభ్యులు: లింగం, ఇన్‌స్పెక్టర్ ఇన్‌కమ్ టాక్స్



కరీంనగర్ అర్బన్: పార్లమెంట్ ఎన్నికల క్రమంలో నిఘా బృందాల తనిఖీల్లో లక్షల్లో నగదు పట్టుబడుతోంది. ఈ నెల 16నుంచి కోడ్ అమల్లోకి రాగా ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలైన్ టీంలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సదరు నగదు విడుదల, జప్తు వంటి అధికారాలను ప్రత్యేక కమిటీ నిర్ణయించనుంది. అందుకు జిల్లాకు కమిటీని నియమించగా ఎన్నికల నిబంధనల మేరకు పర్యవేక్షిస్తోంది. ఎన్నికల సమయంలో లెక్కాపత్రం లేని నగదు తరలింపుపై నిఘా తీవ్రంగా ఉంటుంది. ప్రధాన రహదారులపై పోలీసులతోపాటు నిఘా బృందాలు మకాం వేసి మరీ తనిఖీలు చేస్తుంటాయి. ఒకవేళ పెద్ద ఎత్తున డబ్బు చిక్కితే అధికార యంత్రాంగం ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందనేది ఆరా తీస్తుంది. లెక్కాపత్రం సరిగా లేకుంటే మాత్రం ఆ డబ్బును జప్తు చేసి ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగిస్తారు. ఒకవేళ లెక్కల పత్రాలు సరిగా ఉంటే మాత్రం వెంటనే విడిచిపెట్టేందుకు ఆస్కారముంది. కాగా లెక్కలు సరిగానే ఉన్నాయని భావించి క్షేత్రస్థాయి అధికారులే నిర్ణయం తీసుకొని వదిలిపెట్టడం కుదరదని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఎక్కడైనా డబ్బు పట్టుకుంటే తప్పనిసరిగా నియమిత కమిటీ దృష్టికి తీసుకొచ్చేలా ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్వోపీ) అమలు చేస్తున్నారు.

ఎక్కువ మొత్తమైతే ఇక అంతే

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ బృందాలు తనిఖీలు ముమ్మరం చేశాయి. స్టాటిక్ సర్వే లెన్స్ టీమ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్ పేరిట వాహనాలను తనిఖీలు చేస్తున్నాయి. విశ్వసనీయ సమాచారాన్ని బట్టి అవసరమైతే లాడ్జిలు, ఇళ్లలోనూ సోదాలు చేసేందుకు ఈ బృందాలు సమాయత్తంగా ఉన్నాయి. ఈ బృందాలతోపాటు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సైతం నిఘా తీవ్రతరం చేశారు. ఈ అక్రమ తరలింపు వ్యవహారంలో కొన్ని సందర్భాల్లో క్షేత్రస్థాయి సిబ్బంది దారి తప్పే అవకాశముందనే ప్రచారం నేపథ్యంలో ఎన్నికల కమిషన్ కమిటీని నియమించింది. క్షేత్ర స్థాయి తనిఖీ బృందాలు పెద్ద ఎత్తున డబ్బు పట్టుకుంటే.. ఆధారాలు సరిగానే ఉన్నాయని సత్వరమే విడిచిపెట్టే అవకాశం లేదు. తప్పనిసరిగా డబ్బు పట్టుకున్న విషయాన్ని కమిటీ దృష్టికి తీసుకురావాల్సిందే.

రూ.10 లక్షలు దాటితే సమాచారం

ఒకవేళ లెక్కాపత్రం సరిగా ఉన్నా సరే రూ.10 లక్షల కంటే ఎక్కువ సొమ్ము తరలిస్తుంటే మాత్రం కమిటీ తప్పనిసరిగా ఆదాయ పన్ను శాఖ నోడల్ అధికారికి సమాచారం అందిస్తున్నారు. అనంతరం ఆదాయ పన్ను శాఖ యంత్రాంగం.. సదరు వ్యక్తులకు తాఖీదులు జారీ చేస్తోంది. వివరణ సంతృప్తికరంగా ఉంటే పర్వాలేదు. లేకుంటే లెక్క ప్రకారం పన్ను మినహాయించుకొని తిరిగి ఇవ్వనున్నారు.

సుమోటోగా విచారణ

ప్రస్తుతం రూ. 50వేల కంటే ఎక్కువ మొత్తంలో డబ్బు తరలిస్తూ తనిఖీ బృందాలకు చిక్కితే సదరు డబ్బు ఎక్కడిదని ఆరా తీస్తున్నారు. ఆ వివరాల్ని వెంటనే రిటర్నింగ్ అధికారితోపాటు పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్నికల విభాగం యంత్రాంగం ఆ సమాచారాన్ని ఎప్పటికప్పుడు కమిటీ దృష్టికి తీసుకెళుతోంది. ఒకవేళ పత్రాలు సరిగా ఉండి.. ఆ డబ్బు ఎన్నికల వ్యవహారంతో సంబంధం లేనిదేనని కచ్చితంగా నిర్ధారించుకుంటే మాత్రమే స్థానిక రిటర్నింగ్ అధికారి సూచనతో వదిలేస్తున్నారు. ఏమాత్రం అనుమానమొచ్చినా కమిటీ సుమోటోగా ఆ వ్యవహారంపై విచారణ జరపనుంది. ఆ తరహా ఘటనల గురించి రోజువారీ నివేదికలు రూపొందించనుంది. ఒకవేళ సొమ్మును జప్తు చేస్తే మాత్రం అప్పీలుకు వెళ్లేందుకు అవకాశం ఇస్తోంది. ఎవరికి అప్పీలు చేసుకోవాలనే విషయాన్ని డబ్బు తరలిస్తున్న వ్యక్తులకు తెలియజేస్తోంది.

క్లుప్తంగా

నేషనల్ స్పేస్ సెటిల్‌మెంట్ ఫలితాల్లో ప్రతిభ



సాత్విక్ వరణ్యను అభినందిస్తున్న శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యం

కరీంనగర్: స్థానిక విద్యారణ్యపురిలోని శ్రీచైతన్య కరీంనగర్ ఐపీఎల్ పాఠశాల విద్యార్థి సాత్విక్ వరణ్య అమెరికా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ స్పేస్ సెటిల్‌మెంట్ ప్రోగ్రాంలో ప్రతిభ కనబరిచాడు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఆలిండియా అకాడమిక్ కో–ఆర్డినేటర్ సతీశ్ శుక్రవారం ఆ విద్యార్థిని సన్మానించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కో–ఆర్డినేటర్ జయరాజు, ఏజీఎం రాజు, కో–ఆర్డినేటర్లు మహేశ్, ప్రవీణ్, నాయుడు, శివ కోటేశ్వరరావు, నరేందర్, వివిధ బ్రాంచీల ప్రిన్సిపాళ్లు, ఐపీఎల్ ఇన్‌చార్జి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

జూలపల్లి(పెద్దపల్లి): పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాంపెల్లి నవీన్(23) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. నవీన్ కొన్నేళ్లుగా హైదరాబాద్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. నెల క్రితం పచ్చకామెర్ల బారిన పడ్డాడు. స్వగ్రామానికి వచ్చి చికిత్స చేయించుకుంటున్నాడు. పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందినా నయం కాలేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది గురువారం ఇంటివద్ద పురుగుల మందు తాగిండు. కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి కాంపెల్లి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

గన్నేరువరం: మండలంలోని గుండ్లపల్లికి చెందిన వేములవాడ స్వప్న(32) శుక్రవారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై తాండ్ర నరేశ్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. స్వప్నకు వివాహం కాగా కొద్ది రోజులకే భార్యభర్తలు విడిపోయారు. అప్పటి నుంచి తల్లితో ఇంటి వద్దనే ఉంటుంది. ఈక్రమంలో అనారోగ్యం బారినపడటంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుందని, తల్లి కళవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ ఉద్యోగి మృతి

తిమ్మాపూర్: మండలంలోని నుస్తులాపూర్ స్టేజీ వద్ద రాజీవ్ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ పోస్టల్ ఉద్యోగి మృతిచెందాడు. కరీంనగర్ రామచంద్రాపూర్ కాలనీకి చెందిన సాగర్‌రావు(69) రోడ్డు దాటుతుండగా సాయిబాబా ట్రావెల్స్‌కు చెందిన బస్సు ఢీకొట్టింది. బస్సు పైనుంచి వెళ్లడంతో శరీరం రెండు ముక్కలై అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఎల్ఎండీ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చేరాలు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కొత్తపల్లి(కరీంనగర్): ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను శుక్రవారం రేకుర్తి చౌరస్తాలో పట్టుకున్నట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు. కేసు నమోదు చేశామన్నారు.

పోలీసులమని చెప్పి..

- వృద్ధుడి దగ్గరి నుంచి 20 గ్రాముల బంగారం చోరీ

జగిత్యాలక్రైం: ఎన్నికల కోడ్ నేపథ్యంలో డబ్బులు, బంగారం వెంట ఉంచుకోవద్దంటూ పోలీసులమని చెప్పి వృద్ధుడి 20 గ్రాముల బంగారాన్ని గుర్తుతెలియని దొంగలు సినీ ఫక్కీలో చోరీ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీరయ్య గుడి ప్రాంతానికి చెందిన గుగ్గిళ్ల చంద్రమౌళి అనే వృద్ధుడు శుక్రవారం టవర్ సర్కిల్‌లో పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై వచ్చాడు. పని ముగించుకొని ఇంటికి వెళ్తుండగా.. ఇద్దరు వ్యక్తులు అడ్డు వచ్చి తాము పోలీసులమని ఆపారు. ఎన్నికల కోడ్ ఉందని, ఏమైనా డబ్బులున్నాయా అని అడగగా.. ఎలాంటి డబ్బు లేదని చెప్పాడు. చేతికున్న రెండు ఉంగరాలు, మెడలో ఉన్న బంగారు చైన్ తీయించారు. జేబులో పెట్టుకోమని నమ్మించి ఓ పేపర్‌లో బండరాళ్లు చుట్టి వృద్ధుడికిచ్చి బంగారం తీసుకొని వెళ్లిపోయారు. కొంతసేపటికి తేరుకున్న చంద్రమౌళి పేపర్ చూసేసరికి బండరాళ్లున్నాయి. మోసపోయానని గ్రహించి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కరీంనగర్‌లో బంగారం చోరీ

కరీంనగర్‌క్రైం: నగరంలోని శనివారం మార్కెట్ సమీపంలో పోలీసుమని చెప్పి బంగారం చోరీ చేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వన్‌టౌన్ పోలీసుల వివరాల ప్రకారం.. గాంధీరోడ్డుకు చెందిన గజవాడ రవీందర్ అనే వ్యక్తి శనివారం మార్కెట్ సమీపంలో ఒక బ్యాగు పట్టుకొని నడుచుకుంటూ వెళ్తుండగా.. గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు రెండు బైక్‌లపై వచ్చి పోలీసులమని చెప్పారు. ఎన్నికల కోడ్ సందర్భంగా తనిఖీలు చేస్తున్నామని చెప్పారు. అతని మెడలో ఉన్న బంగారు చైన్, ఉంగురాలను ప్యాకింగ్ చేసి పెట్టుకోవాలని, దొంగలున్నారని చెప్పారు. అతడి దృష్టి మరల్చి రూ.60వేల విలువ గల బంగారు వస్తువులున్న కవర్ తీసుకొని రాళ్లున్న కవర్ అతని బ్యాగులో పెట్టారు. కొద్ది దూరం నడిచిన రవీందర్ బ్యాగు చూసుకునేసరికి రాళ్లుండడంతో.. అతని కుమారుడు గజవాడ వెంకట్‌కుమార్‌కు తెలిపాడు. అతడు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సినీ ఫక్కీలో 15 తులాల బంగారం చోరీ



జగిత్యాల కొత్త బస్టాండ్‌లో రోదిస్తున్న మహిళ

జగిత్యాలక్రైం: జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు ఎక్కిన మహిళ బ్యాగులో నుంచి సినీ ఫక్కీలో 15 తులాల బంగారం, రూ.3వేల నగదు, సెల్‌ఫోన్ చోరీకి గురయ్యాయి. బాధితురాలి వివరాల ప్రకారం.. మెట్‌పల్లి పట్టణంలోని వెల్లుల్ల రోడ్‌కు చెందిన తురిగే మంగారాణి శుక్రవారం ఉదయం బీర్‌పూర్ మండల కేంద్రంలోని తమ బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లింది. శుభకార్యం ముగించుకొని బీర్‌పూర్ నుంచి జగిత్యాలకు వచ్చి శుక్రవారం సాయంత్రం మెట్‌పల్లి బస్సు ఎక్కింది. టికెట్ కోసం ఆధార్ కార్డు తీస్తుండగా.. బ్యాగు చైన్ ఓపెన్ చేసి ఉండటంతో ఆందోళనకు గురై బ్యాగును పరిశీలించింది. అందులో ఉన్న 15 తులాల బంగారు నగలు, రూ.3వేల నగదు, సెల్‌ఫోన్‌ను గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. దీంతో బాధితురాలు పట్టణ పోలీసులకు సమాచారమందించగా.. పట్టణ సీఐ వేణుగోపాల్, ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని సీసీ ఫుటేజీలను పరిశీలించారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందం గాలింపు చర్యలు చేపట్టగా.. బాధితురాలు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు



చెట్లపొదల్లోకి వెళ్లిన ఆర్టీసీ బస్సు

సుల్తానాబాద్‌రూరల్: దుబ్బపల్లి గ్రామశివారులో ఆర్టీసీ బస్సు శుక్రవారం అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. కరీంనగర్ నుంచి మంథని వైపుకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు.. దుబ్బపల్లి శివారులోకి చేరుకుంది. ఇదే సమయంలో డ్రైవర్ రతన్ గుట్కా వేసుకుంటున్నాడు. పక్కనుంచి లారీ వెళ్తుంగా ఆర్టీసీ డ్రైవర్ స్టీరింగ్ రోడ్డువైపు తిప్పాడు. దీంతో బస్సు అదుపుతప్పి రాజీవ్ రహదారి పక్కన చెట్లపొదల్లోకి దూసుకెళ్లి ఆగిపోయింది. ఆ సమయంలో బస్సులు దాదాపు 40మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. ఇందులో దేవిక(సెంటినరీకాలనీ), మలయ్య(మంథని), శ్రీరాముల స్వామి(కరీంనగర్) తలకు గాయాలు తీవ్రగాయాలు కాగా, మిత్తాగా వారికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రయాణికుడు శ్రీరాముల స్వామి ఫిర్యాదు మేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ వివరించారు.

ఎల్లమ్మ గుడిలో మృతదేహం



గుడిలో మృతదేహం

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని ఎస్సై మల్లేశ్ తెలిపారు. రాత్రి సమయంలో దాహం తీరక డీహైడ్రేషన్‌కు గురై ఆ వ్యక్తి మరణించి ఉంటాడని పేర్కొన్నారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపర్చామన్నారు. తెల్లచొక్కా, నీలిరంగు ప్యాంటు ధరించి సుమారు(45)ఏళ్ల వయసు ఉందన్నారు. ఆచూకీ తెలిస్తే సెల్ నంబరు 87126 56504 నంబరుకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

బైక్ అదుపుతప్పి యువకుడి మృతి



తిరుపతి (ఫైల్)

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలంలోని తాహెర్‌కొండాపూర్‌కు చెందిన కసవేని తిరుపతి(35) బైక్ అదుపుతప్పి, చెట్టును ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. రూరల్ సీఐ ప్రదీప్‌కుమార్ కథనం ప్రకారం.. తిరుపతి ఎలబోతారంలో హార్వెస్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం 11 గంటలకు తాహెర్‌కొండాపూర్ నుంచి బైక్‌పై ఎలబోతారం వేగంగా వెళ్తున్నాడు. జూబ్లీనగర్ శివారులో వాహనం అదుపుతప్పి, రోడ్డు పక్కనున్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతను సమీపంలోని పొలంలో ఎగిరిపడ్డాడు. తల బురదలో చిక్కుకొని, ఊపిరాడక మృతిచెందాడు. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

గన్ పౌడర్ పట్టివేత



గోదాంలోని గన్‌ఫౌడర్‌ను సీజ్ చేసిన పోలీసులు

సైదాపూర్: మండలంలోని జాగీర్‌పల్లి గుట్టల మధ్య పేలుడు పదార్థాలు భద్రపరిచే గోదాంపై శుక్రవారం హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ ఆధ్వర్యంలో హుజూరాబాద్‌రూరల్ సీఐ వెంకట్‌గౌడ్, ఎస్ఐ ఆరోగ్యం, పోలీసు సిబ్బంది దాడులు నిర్వహించారు. కన్నెబోయిన మహేందర్ కొన్నేళ్లుగా గోదాంలో అక్రమంగా అనుమతి లేని పేలుడు పదార్థాలు నిల్వ చేసి సరఫరా చేస్తున్నాడనే సమాచారం మేరకు దాడులు నిర్వహించామని, 142 కాటన్ బాక్సుల్లో 21.30 క్వింటాళ్ల గన్‌ఫౌడర్ దొరికిందని, రూ.74,764 విలువ ఉంటుందని, గన్‌ఫౌడర్ సీజ్ చేసి మహేందర్‌పై కేసు నమోదు చేశామని ఎస్ఐ ఆరోగ్యం తెలిపారు. అక్రమంగా ఎవరైనా పేలుడు పదార్థాలు ఉపయోగించినా, అమ్మినా, సరఫరా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఆరోగ్యం తెలిపారు.

వాగులో పడి యువకుడి మృతి

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం చౌలమద్ది పెద్దవాగులో పడి ఒకరు మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. పెద్దవాగుపై నిర్మిస్తున్న వంతెన పనుల్లో కూలీగా చేస్తున్న ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనకు చెందిన పూజారి శ్రీనివాస్(30) శుక్రవారం తోటి కూలీలతో కలిసి వాగులో స్నానం చేసేందుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు వాగులో పడిపోయాడు. అక్కడున్న కూలీలు శ్రీనివాస్ కోసం గాలింపు చేపట్టగా.. అప్పటికే మృతిచెందాడు.

రైలు నుంచి పడి వ్యక్తి దుర్మరణం

జమ్మికుంట: రైలు నుంచి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. రామగుండం రైల్వే పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపిన వివరాలు జమ్మికుంట, ఉప్పల్ రైల్వేస్టేషన్ల మధ్య ఉప్పల్ రైల్వేగేట్ సమీపంలో పట్టాల పక్కన శుక్రవారం గుర్తు తెలియని (40) వ్యక్తి మృతదేహం లభ్యమైందని, ఎలాంటి గుర్తింపుకార్డులు లభించలేదని, మృతదేహంపై తెలుపు షర్ట్ బ్రౌన్ లైన్ డిజైన్, బూడిద రంగు ప్యాంట్ ఉందని, షర్ట్‌పై కవిన్ టైలర్ హనుమకొండ అరు లేబుల్ ఉందని, మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచామని వివరాలకు 9949304574, 8712658604 ఫోన్ నంబర్లను, రామగుండం రైల్వే హెడ్‌కానిస్టేబుల్ తిరుపతిని సంప్రదించాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు డ్రా చేశారని ఫిర్యాదు



కె.పద్మ పేరుతో మంజూరైన సీఎమ్మార్ఎఫ్ చెక్కు

బోయినపల్లి(చొప్పదండి): తనకు వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఇస్తానని చెప్పి చివరకు మోసం చేసి డ్రా చేసుకున్నారని మండలంలోని విలాసాగర్‌కు చెందిన కొండ పద్మ ఫిర్యాదు మేరకు రామన్నపేటకు చెందిన కన్నం పద్మ, భర్త మధుపై శుక్రవారం కేసు నమోదు చేశామని ఎస్సై పృథ్వీధర్ తెలిపారు. విలాసాగర్ గ్రామానికి చెందిన కొండ యుగంధర్ కోవిడ్‌తో 2021 మే 6వ తేదీన మృతిచెందాడు. యుగంధర్ కోవిడ్ చికిత్సకు రూ.1.60 లక్షలు ఖర్చు కాగా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో రూ. 60 వేలు మంజూరైనట్టు పద్మకు మెసేజీ వచ్చింది. కాగా రామన్నపేటలో కన్నం పద్మకు ఆపరేషన్ కాగా ఆమె భర్త మధు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. విలాసాగర్‌కు చెందిన కె. పద్మ పేరుతో ఉన్న చెక్కును రామన్నపేటకు చెందిన కె. పద్మ నమ్మించి డ్రా చేసుకుందని, సీఎంఆర్ఎఫ్ చెక్కులో కె. పద్మ అని ఉండటంతో రామన్నపేట కొండ పద్మ చెక్కు డ్రా చేసుకుందని, దంపతులపై చర్యలు తీసుకోవాలని కొండ పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై వివరించారు.

మత్తుకు అలవాటుపడి.. విక్రేతగా మారి..

- గంజాయి విక్రయిస్తూ పట్టుబడ్డ యువకుడు

పెద్దపల్లిరూరల్: మత్తుకు అలవాటుపడ్డ ఓ యువకుడు.. తను వినియోగించే గంజాయి విక్రయిస్తే ఉచితంగా అవసరం తీరుతుందని భావించి విక్రేతగా మారాడు. ఈక్రమంలో పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన విజ్జగిరి సంతోష్ కొంతకాలంగా పెద్దపల్లి ముత్యాల పోచమ్మవాడలోని ఓ గదిలో అద్దెకు ఉంటున్నాడు. పట్టణానికి చెందిన ఆసిఫ్ అనే వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసేవాడు. ఈక్రమంలో తనలో వచ్చిన ఆలోచనతో తాను కొనుగోలు చేసిన గంజాయి ప్యాకెట్లను కొందరు యువకులకు అధిక ధరకు విక్రయిస్తూ వస్తున్నాడు. శుక్రవారం గంజాయి విక్రయిస్తూ సంతోష్ పోలీసులకు చిక్కాడని ఎస్సై సుధాకర్‌రావు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని పేర్కొన్నారు. యువత గంజాయి మత్తుకు బానిసలుగా మారి, ఆర్థికావసరాలను సులువుగా తీర్చుకోవచ్చనే దురాశతో వెళ్లి భవిష్యత్‌ను అంధకారం చేసుకోవద్దని ఏసీపీ గజ్జి కృష్ణ సూచించాడు.. సీఐ కృష్ణ, ఎస్సైలు సుధాకర్‌రావు, మల్లేశ్ గంజాయి విక్రేతల ఆటకట్టిస్తున్నారని ఏసీపీ అభినందించారు.

నావిగేషన్ ద్వారా కణితి తొలగింపు



మాట్లాడుతున్న వైద్యుడు కిరణ్

జగిత్యాల: నావిగేషన్ అనే పద్ధతి ద్వారా మానవ శరీరంలో బ్రెయిన్ ట్యూమర్ సంబంధించిన కణితి తీసివేసినట్లు ప్రముఖ వైద్యుడు, యశోద ఆస్పత్రి న్యూరో సర్జన్ డాక్టర్ కె.ఎస్.కిరణ్ పేర్కొన్నారు. శుక్రవారం జగిత్యాలలోని కనెక్ట్ డయాగ్నస్టిక్ సెంటర్‌కు వచ్చిన సందర్భంగా ధర్మపురికి చెందిన అభినయ్ అనే 25 సంవత్సరాల యువకుడు బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ ఆస్పత్రికి రాగా.. ఆయనకు నావిగేషన్ ద్వారా సర్జరీ చేసి కణితి తీసివేశారు. ఇది అత్యంత అరుదైన చికిత్స అని, బ్రెయిన్ ట్యూమర్‌కు సకాలంలో చికిత్స చేయించుకోవాలని, భయపడాల్సిన పని లేదన్నారు. అభినయ్‌కు శస్త్రచికిత్స విజయవంతంగా జరిగిందని అన్నారు. ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ రాకతో గందరగోళం



కరీంనగర్‌రూరల్: మండలంలోని మొగ్దుంపూర్‌కు శుక్రవారం మాజీ సీఎం కేసీఆర్ కారులో రాగానే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా జై కేసీఆర్.. జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించారు. బీఆర్ఎస్ నాయకులతోపాటు మీడియా ప్రతినిధులు ఒక్కసారిగా ముందుకు రావడంతో గందరగోళం నెలకొంది. తోపులాట జరగడంతో కేసీఆర్ 5 నిమిషాలపాటు కారులోనే ఉండిపోయారు. చివరకు రూరల్ సీఐ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులతో కలిసి ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపీ వినోదకుమార్ వారికి సర్దిచెప్పి, పక్కకు పంపించడంతో ఆయన కిందికి దిగారు. కేసీఆర్‌కు రక్షణగా పోలీసులు తాడు పట్టుకోవడంతో రైతులు, బీఆర్ఎస్ నాయకులు కలిసే అవకాశం లేకుండా పోయింది. దుర్శేడ్ సింగిల్‌విండో డైరెక్టర్ కందుల రమేశ్‌తోపాటు కొందరు రైతులు పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో అనుమతించారు.

రైతులు, మీడియా ప్రతినిధుల పడిగాపులు

మొగ్దుంపూర్‌కు కేసీఆర్ రాక కోసం రైతులు, మీడియా ప్రతినిధులు పడిగాపులు కాశారు. పొలంబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ఆయన మొగ్దుంపూర్ రావాల్సి ఉండగా రెండున్నర గంటలు ఆలస్యంగా మధ్యాహ్నం 1 గంటకు వచ్చారు. అప్పటివరకు స్థానిక అన్నదాతలు, బీఆర్ఎస్ నాయకులతోపాటు హైదరాబాద్, కరీంనగర్ నుంచి వచ్చిన ప్రింట్, ఎల్రక్టానిక్ మీడియా ప్రతినిధులు తాగునీరు లేక ఇబ్బందులు పడ్డారు. ఎండ తీవ్రతను భరించలేక చెట్ల నీడను ఆశ్రయించారు.

దొంగల చేతివాటం...

పొలంబాట కార్యక్రమంలో దొంగలు తమ చేతివాటం ప్రదర్శించారు. బీఆర్ఎస్ నాయకుల పర్సులు కొట్టేశారు. దుర్శేడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు జేబులోని రూ.15 వేలను దొంగిలించారు. ఓ వ్యక్తి నారాయణరావుపల్లె బీఆర్ఎస్ నాయకుడు అంజయ్య జేబులో నుంచి డబ్బులు తీస్తుండగా కొందరు కార్యకర్తలు పట్టుకొని, కొట్టారు. అతని వద్ద నుంచి రూ.6 వేలు స్వాధీనం చేసుకున్నారు.

పొలమంతా ఎండిపోతోంది

నేను నాలుగెకరాల్లో వరేస్తే నీరందక పొలమంతా ఎండిపోతోంది. బావిలో నీళ్లు అడుగంటాయి. పూడిక తీసినా లాభం లేకుండా పోయింది. ఎకరానికి రూ.40 వేల చొప్పున రూ.1.60 లక్షలు పెట్టుబడి పెట్టాను. ఎకరమైనా పారేటట్టు లేకపోవడంతో విడిచిపెట్టాను.

– పొలగాని సంపత్, రైతు, మొగ్ధుంపూర్

గొర్రెలకు విడిచిపెట్టాను

నాలుగెకరాల్లో వరి నాటేస్తే బావిలోని నీళ్లు సరిపోలేదు. పొట్ట దశలో నీళ్లు లేకపోవడంతో పొలమంతా ఎండింది. చేసేదేమీ లేక గొర్రెల మేతకు విడిచిపెట్టాను. రూ.1.50 లక్షల పెట్టుబడి నష్టపోయాను.

– ర్యాగటి హన్మయ్య, రైతు, మొగ్ధుంపూర్

అప్పుల బాధతో కార్మికుని ఆత్మహత్య

- నారాయణపూర్‌లో విషాదం



ముత్తయ్య (ఫైల్)

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లిన కొడుకుకు అక్కడ పని సరిగ్గా లేకపోవడం.. గ్రామంలో పనులు లేక.. సొంతింటి నిర్మాణం సగంలోనే ఆగిపోవడం..అప్పులు పెరిగిపోవడంతో మనస్థాపానికి గురైన ఓ భవన నిర్మాణ కార్మికుడు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌లో విషాదం నింపింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు. మండలంలోని దుమాలకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు సిరిపురం ముత్తయ్య(65) బతుకుదెరువు కోసం 31 ఏళ్ల క్రితం నారాయణపూర్‌కు కుటుంబంతో వచ్చాడు. స్వగ్రామంలో ఉపాధి లేక ముత్తయ్య కుమారుడు శ్రీనివాస్ గల్ఫ్ వెళ్లాడు. అక్కడి కంపెనీలో పనులు లేక అప్పులు తీర్చలేకపోయాడు. ఈక్రమంలోనే గ్రామంలో ముత్తయ్య కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టాడు. డబ్బులు లేక ఆ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. దీంతో అప్పులు పెరిగి.. తీర్చే మార్గం కనిపించక గురువారం గడ్డి మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా.. పరిస్థితి విషమించడంతో సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య దేవవ్వ, కుమారుడు శ్రీనివాస్, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

ఇద్దరి అరెస్టు

కథలాపూర్(వేములవాడ): కథలాపూర్ మండలం రాజారాంతండా గ్రామంలో అపావత్ బిక్కి అనే వృద్ధురాలి మెడలోంచి అర తులం బంగారు చైన్ లాక్కెళ్లిన ఇద్దరిని శుక్రవారం అరెస్టు చేసినట్లు కోరుట్ల సీఐ సురేశ్‌బాబు, కథలాపూర్ ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. కోరుట్ల పట్టణంలోని అల్లమయ్యగుట్ట ప్రాంతానికి చెందిన సదుల నరేశ్, కడమంచి ప్రశాంత్ అనే ఇద్దరు వ్యక్తులు ఈనెల 4న రాత్రి బైక్‌పై రాజారాం తండాకు వచ్చారు. ఒంటరిగా ఉన్న బిక్కి అనే వృద్ధురాలి మెడలోంచి అర తులం బంగారు చైన్‌ను లాక్కెళ్లారు. వృద్ధురాలు అరవడంతో గ్రామస్తులు వెంబడించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ప్రత్యేకంగా గాలింపు చేపట్టారు. శుక్రవారం ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా.. దొంగతనం చేసినట్లు అంగీకరించారు. సదుల నరేశ్, కడమంచి ప్రశాంత్‌ను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

క్లుప్తంగా

పేదింటి ఆడబిడ్డకు పుస్తెమెట్టెలు



ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రానికి చెందిన దేశ పాండి లక్ష్మి–మల్లయ్య దంపతుల కూతురు దేవిక వివాహానికి సామాజిక కార్యకర్త, మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి శుక్రవారం పుస్తెమెట్టెలు అందించారు. మాజీ ఉపసర్పంచ్ ద్యాగం లక్ష్మీనారాయణ, రెడ్డి సంక్షేమ సంఘం మండల మాజీ అధ్యక్షుడు గన్న మల్లారెడ్డి పాల్గొన్నారు.

రైతు బిడ్డ వివాహానికి పుస్తెమెట్టెలు



ముస్తాబాద్: మండలంలోని పోతుగల్‌కు చెందిన కరీంనగర్ డెయిరీ రైతు వంగ దేవయ్య కూతురు వివాహం శుక్రవారం జరుగగా.. డెయిరీ చైర్మన్ జి.నారాయణరావు పుస్తెమెట్టెలు అందజేశారు. రైతుల ఇళ్లలో జరిగే వివాహాలకు డెయిరీ అండగా ఉంటుందన్నారు. ఎంపీపీ జనగామ శరత్‌రావు, సూపర్‌వైజర్ ప్రసాద్‌రెడ్డి, రాజేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాలీసెట్ ఉచిత శిక్షణకు రేపు పరీక్ష

సిరిసిల్లకల్చరల్: పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు శ్రీసత్యసాయి సేవా సమితి అధ్యక్షుడు అన్నల్‌దాస్ రాము తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆదివారం నిర్వహించే స్క్రీనింగ్ పరీక్షకు హాజరుకావాలని కోరారు. ఈ పరీక్షలో ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు పాత పెట్రోల్‌బంక్ ఎదురుగా ఉన్న శ్రీసత్యసాయి సేవా సమితి మందిరం వద్దకు రావాలిన సూచించారు. వివరాలకు 90002 71169 లేదా 94410 06447లలో సంప్రదించాలని కోరారు.

ఎల్‌వోసీ మంజూరు

కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్‌కు చెందిన మారుపాక సాయిలుకు ఎల్‌వోసీ కింద రూ.1.60 లక్షలు మంజూరైనట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా తెలిపారు. మారుపాక సాయిలు అనారోగ్యంతో బాధపడుతుండగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి రూ.1.60 లక్షలు ఎల్‌వోసీ ద్వారా మంజూరు చేయించారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



కోనరావుపేట: మండలంలోని కోనరావుపేట, అజ్మీరాతండాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో శుక్రవారం కొనుగోలు కేంద్రాలను డీఆర్డీఏ పీడీ శేషాద్రి ప్రారంభిచారు. ఏ–గ్రేడ్ ధాన్యానికి రూ.2,203 చొప్పున చెల్లించనున్నట్లు తెలిపారు. డీపీఎం అయిల్నేని పాపారావు, ఏపీఎం రాకేశ్, సీసీలు జనార్దన్, శ్రీదేవి, రేణుక, శోభారాణి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సత్యంను కలిసిన నాయకులు



ఎల్లారెడ్డిపేట: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను రేవంత్ మిత్రమండలి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రేవంత్ మిత్రమండలి జిల్లా అధ్యక్షుడు గూడ విజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో కలిశారు. సతీశ్, రమేశ్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సిరిసిల్ల: సిరిసిల్ల పట్టణ శివారులోని పెద్దూరు, జగ్గారావుపల్లి, సర్దాపూర్‌లో శనివారం ఉదయం 6 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ‘సెస్’ సిరిసిల్ల టౌన్ అసిస్టెంట్ ఇంజినీర్ శుక్రవారం తెలిపారు. 33 కేవీ విద్యుత్‌లైన్ మరమ్మతులతో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వివరించారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

వేములవాడఅర్బన్: వేములవాడలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి



చెక్కపల్లిలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్లటౌన్: అన్నివర్గాలకు, తరాలకు బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ఆదర్శమని సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సిరిసిల్లలోని తన నివాసంలో శుక్రవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు నాగుల సత్యనారాయణగౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, ఆకునూరి బాలరాజు, గడ్డం నర్సయ్య, సూర దేవరాజు, కల్లూరి చందన, గుండ్లపెల్లి రామానుజం, రవికుమార్, నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, యెల్లె లక్ష్మీనారాయణ, పిస్క మధు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్, బీటీఎఫ్ ఆధ్వర్యంలో..

యూత్ కాంగ్రెస్, బీటీఎఫ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చిందం శ్రీనివాస్, రెడ్డిమల్ల భాను, ఆకేని సతీశ్, వెంకటేశం, మోసిన్ పాల్గొన్నారు. బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కుమ్మరి మల్లేశం, కర్రోళ్ల రాజలింగం, శిలుముల శంకర్, నారాయణ ఉన్నారు.

సేవలు స్ఫూర్తిదాయకం

వేములవాడరూరల్: బాబు జగ్జీవన్‌రామ్ సేవలు ఈ తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడరూరల్ మండలం చెక్కపల్లిలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. వేములవాడ రూరల్ ఎంపీపీ బండ మల్లేశ్‌యాదవ్, ఎంపీటీసీలు వెలుమ నర్సవ్వ, రంగు వెంకటేశం, బొడ్డు రాములు, బాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సంగ స్వామియాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, రూరల్ మండలాధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, నాయకులు ఎడపల్లి గంగరాజు, ఎడపల్లి అనిల్, తలారి రవి ఎడపల్లి మహేశ్, తలారి సురేష్ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్‌రామ్

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని నిర్వహించారు. నల్ల బాబు, చింతోజు బాలయ్య, వారగంటి తిరుపతి, సడిమెల ఎల్లం, సుధాకర్, నర్సయ్య, నరేశ్, రాజు, సంతోష్, మాదూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

ఎల్లారెడ్డిపేట: జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివని నాయకులు కొనియాడారు. ఎల్లారెడ్డిపేటలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు, అంబేడ్కర్ సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రావు జయంతి వేడుకలను వేర్వేరుగా నిర్వహించారు. జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

కోనరావుపేట: భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిమ్మపల్లిలో లైవ్ జిల్లా అధ్యక్షుడు బానోత్ నరేశ్‌కుమార్, మోహన్‌నాయక్, ప్రకాశ్, మధు, రాజు, గణేశ్ పాల్గొన్నారు.

బోయినపల్లిలో..

బోయినపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, ఎంపీటీసీలు ఉయ్యాల శ్రీనివాస్, అక్కెనపెల్లి ఉపేందర్, నాయకులు సంబ లక్ష్మీరాజం, కొంకటి మధు, మహేశ్‌రెడ్డి, కట్ట లక్ష్మణ్, బోయిని ఎల్లేశ్ ఉన్నారు.

వీర్నపల్లి: మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఎంపీవో నరేశ్, ఆర్‌ఐ ప్రవీణ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సిరిసిల్లలో నివాళి అర్పిస్తున్న నాయకులు



ఎల్లారెడ్డిపేటలో నివాళి అర్పిస్తున్న నాయకులు



ముస్తాబాద్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు

రుణమాఫీ ఎప్పుడు చేస్తారు?



సిరిసిల్లలో బీజేపీ రైతుదీక్షలో నాయకులు

- కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- పంట నష్టపరిహారం అందించాలి
- సిరిసిల్లలో బీజేపీ రైతుదీక్ష

సిరిసిల్లటౌన్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీజేపీ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఆడెపు రవీందర్ డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన రైతుదీక్షలో మాట్లాడారు. రైతులకు వెంటనే రూ.2లక్షల రుణమాఫీ చేయాలని, వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు రూ.20వేలు నష్టపరిహారం అందించాలని కోరారు. రైతుభరోసా కింద ఎకరానికి రూ.15వేలు అందించాలని డిమాండ్ చేశారు. పార్టీ పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బర్కం లక్ష్మి, బండారి వెంకటేశ్వర్లు, ఊరగొండ రాజు, అంజన్న, గుడ్ల విష్ణు, మాధవి పాల్గొన్నారు.

ముస్తాబాద్: రుణమాఫీ ఎప్పుడు అమలు చేస్తారని బీజేపీ మండలాధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్ ప్రశ్నించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రైతుదీక్ష చేపట్టి మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలు ఇస్తామని మోసం చేసిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలును విస్మరించిందన్నారు. కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు వరి వెంకటేశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ యెల్ల గిరి, మెంగని మహేందర్, మీస సంజీవ్, శ్రీనివాస్‌రావు, జనార్దన్, బాల్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, గోపి, ప్రభాకర్‌రెడ్డి, చీకోటి మహేశ్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కేందుకు తప్పుడు హామీలు ఇచ్చి రైతులను నిండా ముంచిందని కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వంగ బాపురెడ్డి, మండల అధ్యక్షుడు కొండాపురం సత్యంరెడ్డి విమర్శించారు. బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేటలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. భాస్కర్, వంగ బాల్‌రెడ్డి, ముత్యాల రమేశ్, ఇల్లందుల శ్రీనివాస్‌రెడ్డి, సత్యంరెడ్డి పాల్గొన్నారు.

కోనరావుపేట: బీఆర్‌ఎస్ నాయకులు మతిభ్రమించినట్లు మాట్లాడుతున్నారని బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు విమర్శించారు. కోనరావుపేటలో విలేకరులతో మాట్లాడారు. ఎంపీ బండి సంజయ్ ఐదేళ్లలో జిల్లాకు భారీగా నిధులు ఇచ్చారన్నారు. కోనరావుపేట మండలంలో ధర్మారం నుంచి రామన్నపేట మీదుగా రోడ్డుకు రూ.3.5 కోట్లు, శివంగాలపల్లి–అక్కపెల్లి రోడ్డుకు రూ.2.65కోట్లు, రూ.49 లక్షలు ఎంపీలాడ్స్, రూ.60 లక్షల ఉపాధిహామీ రోడ్లు తీసుకొచ్చారని వివరించారు. గొట్టె రామచంద్రం, వెలిశాల రవి, ఆకుల నాగరాజు, మధు, శ్రీనివాస్, తిరుపతి ఉన్నారు.

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ నాయకులు రైతుదీక్ష చేపట్టారు. ఆసాని రామలింగారెడ్డి, కలికోట కాశీచరణ్, కోడం భవిత, సిలివేరి ప్రశాంత్, తాడూరు రవి, వినయ్, కోల ఆంజనేయులు, సందెవేని రాజు, ఇటుకల రాజు, మహేందర్, జూకంటి అఖిల్, కన్నె అరుణ్, సిరిసిల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వీర్నపల్లి: రైతులను ఆదుకోవాలని కోరుతూ వీర్నపల్లిలో బీజేపీ మండలాధ్యక్షుడు గునుకుల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతుదీక్ష చేపట్టారు. వారు మాట్లాడుతూ రుణమాఫీ, పంట నష్ట పరిహారం అందించాలని కోరారు. సబ్సిడీపై విత్తనాలు అందజేయాలని కోరారు. పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బోద మల్లేశం, ఎస్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య రమేశ్, ఎస్టీ మోర్చా మండలాధ్యక్షుడు మాలోత్ ప్రకాశ్, బూత్ అధ్యక్షుడు మాడ్గుల లింబాద్రి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



వీర్నపల్లిలో దీక్షలో బీజేపీ నాయకులు



ఎల్లారెడ్డిపేట: బొప్పాపూర్ దీక్షలో నాయకులు

రెండు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

- ఒకరి పరిస్థితి విషమం



గాయపడ్డ గాంధీబాబు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాల ఎల్లమ్మ ఆలయం, గంభీరావుపేట మండలం గోరింట్యాల వద్ద శుక్రవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు గాయపడ్డారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మండలంలోని అక్కపల్లికి చెందిన పోతుల గాంధీబాబు బైక్‌పై ఎల్లారెడ్డిపేటకు వెళ్తుండగా.. అదే గ్రామానికి చెందిన మందాటి సురేష్ మరో బైక్‌పై ఎదురుగా వస్తుండడంతో రెండు వాహనాలు ఢీ కొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గోరింట్యాల శివారులో జరిగిన మరో ప్రమాదంలో ఎల్లారెడ్డిపేటకు చెందిన అనిల్‌కుమార్ గాయపడ్డాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రజల వద్దకే పోలీసులు



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని బాలరాజుపల్లిలో వేములవాడరూరల్ పోలీసులు శుక్రవారం సీఐ శ్రీనివాస్, ఎస్సై మారుతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలతో నిర్వహిస్తున్న మీకోసం పోలీస్ కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో ఎలాంటి గొడవలకు వెళ్లకుండా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. వ్యక్తిగత దూషణలకు పోయి జైలుపాలు కావొద్దని హితబోధ చేశారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

సీఎమ్మార్‌ఎఫ్ చెక్కు అందజేత



సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రం అంబేడ్కర్‌నగర్ నివాసి నక్క సతీశ్ కుమారుడు జోయల్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.2.10 లక్షల నిధులు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు చేతుల మీదుగా అందించారు. గడ్డం నర్సయ్య, బైరి ప్రభాకర్, పరుశురామ్, రవీందర్, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జా ఫిర్యాదుపై విచారణ



చందుర్తి: భూకబ్జా ఫిర్యాదుపై మండలంలోని మర్రిగడ్డలో గురువారం చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు. గ్రామ మాజీ సర్పంచ్ నేతికుంట జలపతి తనకు చెందిన 16 గుంటలు కబ్జా చేశాడని గ్రామానికి చెందిన మెండె గంగయ్య ఎస్పీ అఖిల్ మహాజన్‌కు గత మంగళవారం ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆదేశాలతో సీఐ గ్రామంలో విచారణ చేపట్టారు. భూపట్టా పత్రాలు పరిశీలించడంతోపాటు సాక్ష్యులను విచారణించారు. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి న్యాయం చేస్తామని సీఐ తెలిపారు.

గుండెపోటుతో మృతి

ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు చేపూరి రాజాగౌడ్ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. శుక్రవారం మధ్యాహ్నం గుండెపోటుకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించేలోపు మృతిచెందాడు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వేములవాడఅర్బన్: వేములవాడ నందికమాన్ వద్ద శ్రీరాజరాజేశ్వర రెడ్డి సంఘంలో రుద్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009–10లో పదో తరగతి చదివిన విద్యార్థులు కలుసుకున్నారు. శుక్రవారం నిర్వహించిన సమ్మేళనంలో చిన్ననాటి మిత్రులను కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాఠశాలలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. చిన్ననాటి మిత్రులతో కలిసి పాఠశాలలో చేసిన అల్లరి చేష్టలను గుర్తు చేసుకున్నారు. స్నేహితులను కలిసి ఆనందంతో వారంతా తిరుగు ప్రయాణమయ్యారు.

ఆరు గ్యారంటీలు అమలు చేశాం

- కేకే మహేందర్‌రెడ్డి



కేకే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బైరి ప్రభాకర్

ముస్తాబాద్: ఎన్నికల హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేసిందని ఆ పార్టీ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ముస్తాబాద్ మండలం పోతుగల్‌లో శుక్రవారం గ్రామస్తులతో మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీజేపీ, బీఆర్‌ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనన్నారు. అనంతరం గ్రామంలోని శ్రీపెద్దమ్మ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, నాయకులు రాజిరెడ్డి, నారాయణరావు, మామిండ్ల ఆంజనేయులు, జంగ రాజు, బాల్‌రెడ్డి, అనమేని రాజు, విజయ్‌రెడ్డి, చారి, భాను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి ‘బైరి’

సిరిసిల్లటౌన్: బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసిన సిరిసిల్ల శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం మాజీ చైర్మన్ బైరి ప్రభాకర్ శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి బైరి ప్రభాకర్‌కు కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, నాయకులు గడ్డం నర్సయ్య, ఆకునూరి బాలరాజు, రెడ్యానాయక్, మ్యాన ప్రసాద్, వంగ మల్లేశ్‌గౌడ్, గంభీరావుపేట ప్రశాంత్‌గౌడ్, గుజ్జె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జనజాతరను విజయవంతం చేయండి



చందుర్తిలో మాట్లాడుతున్న నాయకులు

చందుర్తి: తుక్కుగూడలో శనివారం జరిగే కాంగ్రెస్ పార్టీ జనజాతర మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు చింతపంటి రామస్వామి, జెడ్పీటీసీ నాగం కుమార్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వంద రోజుల్లో నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. గొట్టె ప్రభాకర్, పులి సత్తయ్య, దారం చంద్రం, ముద్దాల రాము, గంట మల్లేశం, సంటి ప్రసాద్, భీంరాజు కనకరాజు, వెల్పుల దేవస్వామి, బొజ్జ మల్లేశం పాల్గొన్నారు.

కోనరావుపేట: తుక్కుగూడలో శనివారం నిర్వహిస్తున్న జనజాతర సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా కోరారు. కోనరావుపేటలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు తరలిరావాలని కోరారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, కార్యదర్శి గొట్టె రుక్మిణి, యూత్ అధ్యక్షుడు బొర్ర రవీందర్, సోషల్‌మీడియా కోఆర్డినేటర్ బండి పాలు, నాయకులు గడిపెల్లి ఎల్లయ్య, రాస రవీందర్, దూర్ల నారాయణ, ప్రకాశ్, కాశీరాం తదితరులు పాల్గొన్నారు.



వేములవాడలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ముస్లింలు



ఎల్లారెడ్డిపేటలో..

ఇఫ్తార్ విందు

వేములవాడ/ఎల్లారెడ్డిపేట/తంగళ్లపల్లి: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఇఫ్తార్‌విందులు ఏర్పాటు చేశారు. వేములవాడలో విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.



పెద్దలింగాపూర్‌లో..